గజ్వేల్‌లో ప్రచారం చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు

బీఆర్ఎస్ విజయం ఖాయం

గజ్వేల్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని, మెదక్‌లో విజయం ఖాయమైందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో చేపట్టిన ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీలు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, గెలుపు కోసం ఆ రెండు పార్టీల నాయకులు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణాభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ బాలమణి, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు మంజుల, మాజీ కౌన్సిలర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మర్కూక్‌లో...

మర్కూక్, మే 7: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని ఇప్పుడు కాంగ్రెస్ ఐదు నెలల పాలన చూసి ఎవరు అభివృద్ధి చేశారో ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, పాండుగౌడ్, రామచంద్రంయాదవ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డితో కలిసి మర్కూక్, వర్ధరాజ్‌పూర్, దామరకుంట గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్, కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెరా నరేశ్, మ్యాకల కనకయ్య, రామ్‌దాస్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, భాస్కర్, ప్రవీణ్, బాబుయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

కొమురవెల్లి, మే 7: మండలంలోని గురువన్నపేట మాజీ సర్పంచ్ తపాస్‌పల్లి రాజనర్సు తల్లి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం రాత్రి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించడంతో పాటు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుడిగె గురువయ్యగౌడ్, ఎండీ అర్షద్‌అలీ, పరశురాములు, రమేశ్‌గౌడ్, కనకయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పరశురాములు, సాయి, శ్రీకాంత్, ఎల్లయ్య ఉన్నారు.

వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

లాండ్రి షాపులో ఇస్త్రీ చేస్తున్న భరద్వాజ్‌రెడ్డి

సిద్దిపేట, మే 7: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో జిల్లానుదేశంలో ఆదర్శంగా నిలిపిన మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన తనయుడు భరద్వాజ్‌రెడ్డి కోరారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని లాల్‌కమాన్ వద్ద కౌన్సిలర్లు బ్రహ్మం, సంధ్యాశ్రీకాంత్, సంధ్యాశ్రీహరితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్, హరీశ్‌రావుతోనే మెదక్ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలా..విధ్వంసం కావాలా?

మాట్లాడుతున్న వినోద్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే వొడితెల

కోహెడ మే 7: అభివృద్ధి కావాలో.. విధ్వంసం కావాలో ప్రజలు తేల్చుకోవాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కోహెడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గాలివాన బీభత్సం వల్ల కోహెడలో రోడ్ షో నిర్వహించలేక పోయామన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో నిర్ణయించి మరోరోజు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విధ్వంసం సృష్టిస్తుందన్నారు.ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన సంస్థల నుంచి వృత్తి నైపుణ్య నిపుణులను తీసుకొచ్చి యువతకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పెద్ద పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారని, తెలంగాణ వారు తక్కువగా ఉన్నారన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, కర్ర శ్రీహరి, తక్కలపల్లి రవీందర్‌రావు, పేర్యాల రవీందర్‌రావు, పేర్యాల దేవేందర్‌రావు, రాజిరెడ్డి, ఇప్పరపల్లి కృష్ణమూర్తి, శ్రీకాంత్, లక్ష్మణ్, పెరుగు నరేందర్‌రెడ్డి, తోట ఆంజనేయులు, జాలిగాం శంకర్, తిప్పారపు నాగరాజు పాల్గొన్నారు.

నేడు పల్లా ప్రచారం

చేర్యాల, మే 7: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం విజయం కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం మండలంలోని 12 గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, ఎంపీపీ కరుణాకర్, మండల యూత్ అధ్యక్షుడు రాజేశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 7గంటలకు ఎమ్మెల్యే మండలంలోని వీరన్నపేటలో ప్రచారం ప్రారంభించి ముస్త్యాల, చుంచనకోట, రాంపూర్, కాశేగుడిసెలు, ఆకునూరు, కొత్త దొమ్మాట, గుర్జకుంట, దొమ్మాట, తాడూరు, చిట్యాల, దానంపల్లిలో ప్రచారం కొనసాగించనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

రాయపోల్, మే 7: కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ దుబ్బాక నియోజక వర్గ సమన్వయ కర్త, సీనియర్ నాయకుడు రణం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ అన్నారెడ్డి వెంకట్‌రెడ్డి, దండోర శివరాజ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు పూజితావెంకట్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్‌లు నర్సింహులు, చిత్తరిగౌడ్, అప్పావారి శ్రీనివాస్, శివకుమార్, యాదగిరి, మండల నాయకులు జనార్దన్‌రెడ్డి, రవీందర్, మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషిచేయాలి

హుస్నాబాద్‌రూరల్, మే 7: హుస్నాబాద్ మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాఖల వారీగా నివేదికలను చదివి వినిపించారు. వైస్‌ఎంపీపీ నిర్మల, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు..

రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డీఎస్ చౌహాన్

కొమురవెల్లి, మే 7 : రైతులు ఎవరూ అధైర్యపడొద్దని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై డిప్యూటీ మేనేజర్ అభిషేక్‌సింగ్, సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షానికి ధాన్యం తడిసినా, రంగుమారిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లో సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయన్నారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, జిల్లా సివిల్‌సప్లై మేనేజర్ హరీశ్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

- ధ్వంసమైన రేకుల ఇండ్లు
- విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

హుస్నాబాద్‌లో జలమయమైన రోడ్డు

కొమురవెల్లి: గురువన్నపేటలో గాలివానకు తడిసిన ధాన్యం

గజ్వేల్: తడిసిన ధాన్యం

మద్దూరు: పిట్టలగూడెంలో నిరాశ్రయులైన కుటుంబం

చేర్యాల: చేర్యాల వారంతపు సంతలో ప్రజల ఇక్కట్లు

రాయపోల్: తిమ్మక్కపల్లిలో తడిసిన ధాన్యం

సిద్దిపేట కమాన్ : సిద్దిపేట మార్కెట్ యార్డులో వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యాన్ని సేకరిస్తున్న మహిళా రైతులు

సిద్దిపేట కమాన్ : తడిసిన ధాన్యం కుప్పలు

బెజ్జంకి: కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

చేర్యాల: లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనదారులు

చేర్యాల, మే 7: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.ఉదయం నుంచి నిప్పులు కురిపించిన సూర్యుడు సాయంత్రం పట్టణం మొత్తం చిమ్మచీకట్లు అలుముకున్నాయి. 25 నిమిషాల పాటు కురిసిన వర్షంతో పట్టణంలో జరిగే వారంతపు సంతలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కరెంటు సరఫరా నిలిచిపోయి ఒక్కసారిగా వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకుని ప్రయాణం సాగించారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

బెజ్జంకి, మే 7: భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ధాన్యం రాశులపై ఉన్న టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వేగంగా కొనుగోలు చేయకపోవడంతోనే ధాన్యం తడిసినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాయపోల్‌లో...

రాయపోల్, మే 7 : అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు ఐకేపీ అధికారును కోరుతున్నారు.

కొట్టుకుపోయిన ధాన్యం

సిద్దిపేట కమాన్, మే7: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. సిద్దిపేట పట్టణంలో పాటు ఆయా మండలాల్లో ధాన్యంతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. ఈదురుగాలుల వల్ల అక్కడక్కడ చెట్లు విరిగి పడ్డాయి.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి..

కొండపాక(కుకునూరుపల్లి), మే 7 : పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన కుకునూరుపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లికి చెందిన కుమ్మరి మల్లేశం(36) మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లాడు. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో పొలం వద్ద వేపచెట్టు కింద నిలబడగా ఒక్కసారిగా పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేటకు తరలించారు.

పిడుగుపాటు గేదె మృతి

కొమురవెల్లి, మే 7 : మండలంలోని గురువన్నపేటలో పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పుట్ట కనకయ్య తన గేదెను వ్యవసాయ బావి వద్ద కట్టేశాడు. మంగళవారం ఉరుములు మెరుపులతో గేదెపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందింది.



వర్గల్: నెంటూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

గజ్వేల్: ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ వైర్మన్ రాజమౌళి

హుస్నాబాద్‌టౌన్: ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైర్‌పర్సన్ రజితావెంకన్న



చేర్యాల: మున్సిపాలిటీలోని 8వ వార్డులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు

ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. గులాబీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తుండగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. – సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్ మే 7

మిరుదొడ్డి: మోతెలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు : రామంచలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొగుట: పెద్దమాసాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్



మద్దూరు(ధూళిమిట్ట): కూటిగల్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

బెజ్జంకి: దాచారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక టౌన్ : నమూనా బ్యాలెట్‌ను చూపిస్తున్న కౌన్సిలర్ నిమ్మ రజిత



సిద్దిపేట కమాన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట టౌన్: 33 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

గజ్వేల్: కొడకండ్లలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీ మల్లేశం తదితరులు

సమయపాలన పాటించాలి

సిద్దిపేట, మే 7 : వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అధికారులకు సూచించారు. వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల పట్ల ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. మంగళవారం వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో పల్లె దవాఖానల్లో పనిచేస్తున్న వైద్యులు, ఆయుష్ వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు, తల్లీబిడ్డల సంరక్షణ చర్యల గురించి వివరించాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రతి ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వడదెబ్బ నివారణ మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది పేదలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో వైద్యులు వినోద్‌బాబ్జి, విజయరాణి, డాక్టర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్, మే 7 : విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో విద్యుత్ ఉద్యోగుల పెన్షనర్స్ ఆత్మగౌరవ పరిరక్షణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం పెన్షనర్లకు రావాల్సి ఐఆర్‌ను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశాంత విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బోయ రాములు, రాష్ట్ర నేతలు రాము, మహాదేవ్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న పర్వతాలు

చేర్యాల, మే 7: మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన బందెల్లి బంధయ్య అకస్మాత్తుగా ఇటీవల మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పర్వతాలు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు నరేశ్, రాజబాబు, వినోద్, రఘు, అశోక్, హరికృష్ణ పాల్గొన్నారు.